

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-కే కోటపాడు : మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పుట్టినరోజు సందర్భంగా సేకరించిన నోటు పుస్తకాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇటీవల ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు స్థానిక కళ్యాణమండపంలో నిర్వహించారు. ఆరోజు వేడుకల్లో తనకు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే అధికార అనధికార ప్రజాప్రతినిధులు ను పళ్ళు పూల బొకేలు తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. వేద విద్యార్థులకు పంపిణీ చేసేందుకు పుస్తకాలు తీసుకురావాలని కోరటంతో ఆరోజు నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమంది పెద్ద ఎత్తున నోటు పుస్తకాలు తీసుకువచ్చారు. ఆనాడు సేకరించిన పుస్తకాలను నియోజకవర్గంలో ఉన్న నాలుగు మండలాలకు పంపిణీ చేశారు. గురువారం స్థానిక విద్యాశాఖ అధికారులు కే సత్యనారాయణ డివిడి ప్రసాద్ మండలంలో ఉన్న 54 పాఠశాలలకు సరఫరా చేసి ప్రాథమిక ప్రాథమికోన్నత హై స్కూల్లో మంచి మార్కులు సాధించే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీడీవోల పదోన్నతి కోటాలో అన్యాయం

విశాలాంధ్ర-కే కోటపాడు : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7వ తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల్లో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల్లో సూపరింటెంట్ లకు పదోన్నతి కోటాలో తీరని అన్యాయం జరిగిందని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులు నల్లరిబ్బనులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ అప్పలరాజు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ లో చేపట్టిన సంస్కరణలకు స్వాగతిస్తున్నామని అయితే ఎంపీడీవోల కోటా విషయంలో అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎంపీడీవో పదోన్నతుల విషయంలో 34 శాతం కోట ఉండేదని ఈవో పి ఆర్ డి లకు 33% , డైరెక్టర్ రిక్రూట్మెంట్కు ముప్పై శాతం ఇతరులకు మూడు శాతం ఉండేది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన సంస్కరణలో భాగంగా అన్ని పదోన్నతుల ద్వారా భర్తీ చేసేందుకు నిర్ణయించినందున జిల్లా పరిషత్ మండల పరిషత్ లో పనిచేస్తున్న మినిస్టర్ సిబ్బందికి తీరని నష్టం జరుగుతుందన్నారు. 50 శాతం కోటాను పరిపాలన అధికారులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించారని ఆయన కోరారు.

అంతర్జాతీయ సదస్సుకు భారతీయ మజ్దూరీర్ సంగ్ ప్రతినిధిగా మళ్ల జగదీశ్వరరావు ఎంపిక

విశాలాంధ్ర-మునగపాక: అంతర్జాతీయ కార్మిక సంస్థ ఆధ్వర్యంలో (ఐఎలీ) నిర్వహించే అంతర్జాతీయ సదస్సుకు భారతదేశము తరుపున బిఎంఎస్ ప్రతినిధిగా మళ్ల జగదీశ్వరరావు ఎంపికయ్యారు. అంతర్జాతీయంగా నివాసయోగ్యం వేతనం విషయం పై జరిగేటటువంటి అంతర్జాతీయ సదస్సుకు భారతీయ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ అఖిలభారత ఉపాధ్యక్షులు మళ్ల జగదీశ్వరరావు పాల్గొనవలసిందిగా ఆహ్వానం అందింది.ప్రపంచవ్యాప్తంగా రాబోయే కాలంలో కనీస వేతనం బదులుగా మంచిగా జీవించే ప్రయత్నం ఎలా ఉండాలని విషయంపై ఈ సదస్సులో చర్చించనున్నారు.అంతర్జాతీయ కార్మిక సంఘం రాబోయే కాలంలో ప్రపంచవ్యాప్తంగా కనీస వేతనాలకు బదులుగా,జీవించే వేతనాలు అమలు చేయాలని సూచిస్తున్నది.అటువంటి వేతనాలకి ప్రాతిపదిక తయారు చేయుటకు ఈ సదస్సు ఉపయోగపడుతుంది.ఇప్పటికే అనేక అంతర్జాతీయ సదస్సుల్లో పాలుపంచుకున్నటువంటి బిఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మళ్ల జగదీశ్వరరావుకి అనుభవం రీత్యా మళ్లీ ఈ సదస్సులో పాల్గొనే అవకాశం భారతీయ మజ్దూర్ సంఘ్ కల్పించింది.విశాఖపట్నం నుండి బిఎంఎస్ ప్రతినిధిగా మళ్ల జగదీశ్వరరావు ఇందులో పాల్గొనడం కార్మిక వర్గం తరపున ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాం.రాష్ట్ర కోశాధికారి లాలం ప్రసాద్,సింహాద్రి ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం బిఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు బి.రమణ,ప్రధాన కార్యదర్శి కే.సతీష్,యూనియన్ ప్రతినిధులు మల్లా జగదీశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు.

జడ్పీటీసీ నిధులతో కమ్యూనిటీ హాల్‌కి శంకుస్థాపన

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని విజయరామరాజుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ అభ్యర్థన మేరకు శివాలయమునకు కమ్యూనిటీ హాలు కావాలని జిల్లా జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు దొండా రాంబాబు ని కోరగా జిల్లా పరిషత్ నిధుల నుండి ఐదు లక్షలు నిధులు మంజూరు చేశారు. గురువారం జడ్పీటీసీ రాంబాబు చేతులు తో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ విజయకుమార్, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథరావు, మాజీ కోపరేటివ్ చైర్మన్ ఎల్లపు గోవింద్, స్కూల్ వైస్ చైర్మన్ శరగడం వెంకట అప్పారావు, పెంటకోట కృష్ణ, పెంటకోట గణేషు, బిశెట్టి నాగేశ్వరరావు, బీశెట్టి వెంకట జగ్గారావు, శరగడం ఆదిబాబు, డాక్టర్ మాలక్ష్మి నాయుడు, బొడ్డేటి నూక అప్పారావు, ఎల్లపు చిరంజీవి, గ్రామ పెద్దలు, గ్రామ వైస్సార్సీపీ నాయుకులు ప్రజలు పాల్గొన్నారు.

నేల బావిలో పడి గొర్రెల కాపరి మృతి

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని నారపాడు గ్రామానికి చెందిన ఓ గొర్రెల కాపరి మృతి చెందినట్లు స్థానిక సీఐ పిన్నింటి రమణ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నారపాడు గ్రామానికి చెందిన నంబారు సన అప్పారావు (59) ఈనెల 22న యథావిధిగా గొర్రెల మంద ను మేతకు తీసుకెళ్లాడు. 22 న సాయంత్రం గొర్రెలు ఇంటికి తిరిగి రాగా,సన అప్పారావు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు గ్రామంలోని పరిసర ప్రాంతాలలోనూ వెతికారు. అయితే ఎంతకీ రాకపోవడంతో ఈ నెల 23 న గ్రామంలోని పొలాల్లోనూ, బావుల్లోను వెతగ్గా, ఓ నేలబావిలో సన అప్పారావు పడి మృతి చెంది ఉన్నట్లు కుటుంబీకులు గుర్తించారని తెలిపారు. ఈ మేరకు కుమారుడు నంబారు లోవరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతుని అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి పోస్ట్ మార్టం నిమిత్తం గురువారం తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తుపట్టలేని స్థితిలో మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-రోలుగుంట : రోలుగుంట మండలం అర్ల వెళ్లే మార్గంలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గురువారం గుర్తించారు. వడ్డీప నుంచి రాజన్నపేటకు వెళ్లే రహదారి పక్కన ఉప్లిస్ తోటలో మృతదేహం ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని బయటకు తీసి పరిసరాలను పరిశీలించారు. మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రామకృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 19వ తేదీన మృతుడు రమేష్ కంగరాజ్ (42) మేనల్లుడు దయానిది తమిళనాడు రాష్ట్రం విల్లుపురంకు చెందిన వ్యక్తి రోలుగుంట మండలం బొప్పన్న గ్లోబల్ అండ్ సివిల్ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు డ్రైవర్గా పనిచేస్తుండడంతో అతని వద్దకు వచ్చి తనని కూడా డ్రైవర్ గా జాయిన్ చేసుకోమని చెప్పగా, మృతుని మేనల్లుడు దయానిది నీకు ఆరోగ్యం సరిగా లేదు సరిగా నడవలేక పోతున్నావు నువ్వు డ్రైవర్ గా పని చేయలేవని చెప్పి, కొంత డబ్బు ఇచ్చి ఇంటికి వెళ్ళిపోమని చెప్పాడు. అతను వినకుండా ఆ డబ్బుతో గత నాలుగు, ఐదు రోజుల నుంచి పరిసర ప్రాంతాల్లో తాగుతూ సరిగా ఆహారం తీసుకోకపోవడంతో బాడీ డీహైడ్రెజేషన్ అవటం వలన వడ్డీప నుండి అర్ల వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ఉప్లిస్ తోటలో చనిపోయి ఉన్నట్లు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే అనకాపల్లి క్లూస్ టీం నేర స్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించినట్లు వివరించారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం సెక్షన్ పరిధిలోని 33/11కేవీ నరసింగపల్లి సబ్ స్టేషన్ 11కేవీ తాళ్లపాలెం ఫీడర్ ఆర్ డి ఎస్ పనులు కారణంగా నేడు శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నరసింగపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని నరసింగపల్లి, జె తుని, ఎన్ జి పాలెం, త్రిపురువానిపాలెం, అచ్యుతాపురం చింతలపాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, బంగారయ్యపేట, ఉగ్గినిపాలెం, పరవాడపాలెం, జమాదులపాలెం, కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరంటాలపాలెం, గంటవానిపాలెం, ఏఎస్ పేట, గొబ్బూరుపాలెం, నరసాపురం, సోమవరం, ఏనుగుతుని, చిన్న ఏనుగుతుని,జి. భీమవరం, సింగవరం, అచ్చెర్ల, కొత్త అచ్చెర్ల, మొసయ్యపేట, గోకువానిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది.తాళ్లపాలెం ఎ జి ఎల్ ఫీడర్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వినియోగదారులకు విద్యుత్ వేళలు మార్పులు ఉదయం 4గంటల నుండి ఉదయం 8గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని, ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని, ఏపీ ఈపీడీసీఎల్ .ఈ ఈ ఎస్. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-చీడికాడ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కూరచా జయమ్మ ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలు అలసత్వం వహించకుండా పరిష్కరించాలన్నారు ఎంపీడీవో హేమ సుందర్ మాట్లాడుతూ అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు కార్యక్రమం లో తాసిల్దార్ కిషోర్ లింకన్ వైస్ ఎంపీపీ కిముదు చిన్నమ్మలు సర్పంచ్ లు ఎంపీటీసీలు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గున్నారు

సోమవరం గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం...

రూ.96 లక్షలతో నిర్మించనున్న కాలువ పనులకు భూమి పూజా చేసిన శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కశింకోట : సోమవరం గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్,రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ,అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) సహకారంతో తీర్చిదిద్దడం జరుగుతుందని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు అన్నారు.గురువారం మండలంలో సోమవరం గ్రామంలో రూ.96 లక్షలతో నిర్మించనున్న కాలువ పనులకు భూమి పూజా కార్యక్రమాన్ని శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఎప్పటినుండో నిర్మించాల్సిన నిమ్మదల వారి కోలని నుండి రైల్వే ట్రాక్ వరకు కాలువ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు నుండి చేపడుతున్నామని చెప్పారు.మరిన్ని అభివృద్ధి కార్యక్రమంలో గ్రామంలో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గొంతిన నాయుడు,నారిపల్లి సన్యాసిరావు,గూడుపు సూర్య ప్రకాష్,నారిపల్లి ప్రసాద్, కోన మాణిక్యం,బద్ది నూక రాజు,నిమ్మదల శ్రీను, కర్రి రాంబాబు, గొంతిన పెద్ద నాయుడు, నాన్నాజీ, కలగ గోవింద,ఎద్దు లక్ష్మణ,గెంజి కుమార్, తాడేల సూరిబాబు, నిమ్మదల రమణ తదితరులు ఉన్నారు.

పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రికార్డు స్థాయి ఫలితాలను సాధించిన అనకాపల్లి జిల్లాలో అత్యుత్తమ స్థాయిలో 590కి పైగా మార్కులు సాధించిన జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన తొమ్మిది మంది విద్యార్థులను గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రత్యేకంగా అభినందించి మెమొంటోలను బహుకరించరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 పైగా మార్కులను ప్రభుత్వ పాఠశాలలో చదివిన తొమ్మిది మంది విద్యార్థులు సాధించడం హర్షించ దగ్గ విషయమన్నారు. జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు, ఆరోపణలు లేకుండా విజయవంతంగా నిర్వహించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానం సాధించుటకు కృషి చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడును, ప్రధాన ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు .కలెక్టర్ అభినందించిన విద్యార్థుల వివరాలు పరవాడ మండలం పెద ముసిడి వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్సీ వెంకట జయ 595 మార్కులను సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. అచ్చుతాపురం ఏ పీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని కోసూరు మౌనిక 593 మార్కులు.పరవాడ మండలం పెదముసిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లా అనుష్క 592 మార్కులు, పరవాడ మండలం తానాం ఎం జి పి ఏ పి బి సి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని వాసిరెడ్డి వెంకటలక్ష్మి 592 మార్కులు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడాలా ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని వాడవాడలా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయంలో ఏవో కె.శివ నారాయణ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 24 లో 1993 నా 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992లో అమలులోకి వచ్చింది అందువలన జాతీయస్థాయిలో పంచాయతీ రాజు వ్యవస్థకు ఉన్న విధి విధానాలను దిశ నిర్దేశాలను పంచాయతీరాజ్ వ్యవస్థ 29 అంశాలపై అధికారులకు అధికారులు కల్పిస్తూ 11వ షెడ్యూల్లో పొందుపరిచారని అన్నారు. అలాగే మండలంలోని మొగలిపురం పంచాయతీలో గ్రామ సర్పంచ్ గండి అరుణ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సబ్బవరంలో గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ రాజు దినోత్సవం వేడుకలు నిర్వహించారు. బాటజంగాలపాలెంలో గ్రామ సర్పంచ్ పడాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కర్రి అప్పారావు సర్పంచులు బలిరెడ్డి కనకరాజు, రామకోటి, మండల పరిషత్ సిబ్బంది, తమరాన సన్యాసమ్మ, వనం సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు ఆనంద్ ,రజిని, పలు పంచాయతీలు సర్పంచులు, ఎంపీటీసీలు ,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా



పాయకరావుపేట మేజర్ పంచాయతీలో ఉప సర్పంచ్ జగతా భవాని ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. పంచాయతీరాజ్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, పంచాయితీ విధి విధానాలను ఈఓపిఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు వివరించారు. ఈ కార్యక్రమంలో జగతా శ్రీను, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకటరమణ, నారపరెడ్డి పద్మావతి, పిరాది రాజు, పంచాయితీ కార్యదర్శి అప్పల శివరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవంను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి మురళి, నాయకులు రెడ్డి శ్రీను, పోతల అప్పలనాయుడు, పైల రామచంద్రరావు, కూండ్రపు సోమునాయుడు తదితరులు హాజరయ్యారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ఆ గ్రామ ప్రజలు స్వయంగా పరిపాలించుకునేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిందని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వి.విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం గ్రామ స్వరాజ్య సాధన కోసం అనేక చర్యలు తీసుకుంటోందని, నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తోందని తెలిపారు. పంచాయతీల సిబ్బంది, పాలకవర్గం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియజేశారు. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు మరింత స్వయం సమృద్ధి సాధించి, గ్రామీణ ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి విజయలక్ష్మి, వెలుగు ఏపీఎం టి. రాజబాబు పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

యస్ .రాయవరం : మండలంలో పంచాయతీరాజ్ దినోత్సవం



ఘనంగా నిర్వహించారు .గురువారం ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి పంచాయతీరాజ్ దినోత్సవం గురించి తెలుపుతూ పంచాయతీరాజ్ చట్టం ఏర్పడిన నుంచి స్థానిక సంస్థలకు ఉన్న అధికారాలను వివరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఈవో రాధ తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో వమ్మవరం గ్రామ సమీపంలో పేకాట శిబిరంపై దశరావరం పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానిక ఎస్సై ఏ .విభూషణరావు అందించిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారని సమాచారంతో తనిఖీలు చేయగా ఐదుగురిని అదుపులోకి తీసుకొని 7300 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గోవాడ సుగర్స్‌ను గాడిలో పెట్టండి

కార్మికులు, కర్షకులకు బకాయిలు చెల్లించాలి

చెరకు సాగును ప్రోత్సహించండి

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్ర0లోని సహకార చక్కెర మిల్లులు అన్నింటిలో అగ్రస్థానం పొంది, నిర్వహణ లోపాలతో కొట్టుమిట్టాడుతున్న గోవాడ సుగర్స్ ను గాడిలో పెట్టి కార్మిక, కర్షక రంగానికి బకాయిలు చెల్లించి, చెరకు సాగు ప్రోత్సహించవలసిందిగా భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు ఏ.ఆర్.జి శర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో గతేడాది క్రషింగ్ సీజన్ లో తీసుకున్న తప్పుడు నిర్ణయాలు కారణంగా రికవరీ శాతం ఐదు శాతానికి పడిపోయి, లక్షా ఎనిమిది వేల మెట్రిక్ టన్నుల చెరుకు గానుగాడి, కేవలం 54,000 బస్తాల పంచదార దిగుబడితో ఫ్యాక్టరీ ఆర్థికంగా నష్టపోయిందని తెలిపారు. అలాగే గత సీజన్లో ఓవరాలింగ్ పనులు చేపట్టకపోవడంతో ప్రతిరోజూ క్రషింగ్ నిలిచి పోవడంతో కార్మికులు, కర్షకులు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నట్లు తెలియజేశారు. నిర్వహణ సామర్థ్యాలు తెలియని యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకుని గోవాడ సుగర్స్ పై నమ్మకం కలిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేను ఈ ప్రకటనలో కోరారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం డిస్టలరీ యూనిట్ ప్రతిపాదించడం ఎంతవరకు సాధ్యపడుతుందనేది ఆలోచన చేయాలని కోరారు. నిర్వహణ సామర్థ్యం గల ఉద్యోగులు, అధికారులను నియమించి ఫ్యాక్టరీను గాడిలో పెట్టాల్సిందిగా సూచించారు.

రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : భగవాన్ శ్రీ సత్య సాయి ఆరాధనోత్సవాలు సందర్భంగా పాయకరావుపేట శ్రీ సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో 25 మంది వృద్ధులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే రోడ్డు పక్కన ఎండలో చిల్లర వ్యాపారం చేసుకొనే 20 మంది వర్తకులకు గొడుగులు, మజ్జిగ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రమేష్ బాబు, రాజబాబు, శివరామకృష్ణ రాజు, అప్పారావు, లక్ష్మీపతి రాజు, కృష్ణ వర్మ, సుధ, దివ్య, బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని తోటాడ గ్రామంలో సీసీ డ్రైనేజీ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు.బుద్ధ తోడు బాబు ఇంటి వద్ద నుంచి తేళ్ల వెంకట్రావు ఇంటి వరకు డ్రైనేజీ నిర్మాణానికి,అలాగే తేళ్ల వెంకట్రావు ఇంటి వద్ద నుంచి దాకమూరి నర్సింగరావు ఇంటి వరకు డ్రైనేజీ మరమ్మతులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు,టీడీపీ నాయకులు దొడ్డి రమేష్,గ్రామ సెక్రటరీ లక్ష్మీ, ఇంజనీర్ అసిస్టెంట్ రాము,స్థానికులు కోరిబిల్లి ప్రభ,కోరుబిల్లి శ్యామల,బుద్ధ శంకర్, నానాజీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ దుర్గమాంబ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఈనెల 25 న అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భముగా సబ్బవరం మరియు అనకాపల్లి జిల్లా సహకార అధికారి వారి ఆధ్వర్యములో అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు పిఎసిఎస్ ప్రధాన కార్యదర్శి గొంప రమణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించబడునని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు హాజరై వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని, అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేయిస్తారని తెలిపారు. మండల ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాడుగుల మోదకొండమ్మను దర్శించుకున్న జేసీ

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల శ్రీమోదకొండమ్మ అమ్మవారిని జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి గురువారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రీసర్వే కార్యక్రమాలు భాగంగా కూర్మనాథపురం, కేజె.పురం గ్రామాలలో రీ సర్వే జరిగిన ప్రాంతాల విజిట్ నిమిత్తం వచ్చి మోదకొండమ్మను దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారి మెమెంటు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే.రమాదేవి, పుప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి మండల టాపర్ దీపికకు సత్కారం



విశాలాంధ్ర-కశింకోట: మండలంలో అత్యధిక మార్కులు సాధించిన తాళ్లపాలెం భార్గవి విద్యా మందిర్ విద్యార్థిని చేబ్రోలు దీపిక ను రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు గురువారం సత్కరించారు.సోమవరం గ్రామంలో కూటమి నాయకులతో కలిసి దీపిక ను సత్కరించి జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి మర్యాద, కష్టపడి పనిచేయడం, పెద్దలను గౌరవించడం వంటి మంచి బోధనలను అవలంబించడం ద్వారానే దీపిక లాంటి వారికి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు.ఇది విజయవంతమైన కెరీర్‌కు మార్గం సుగమం చేస్తుందన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు ఉన్నారు.

విశాలాంధ్ర
అనకాపల్లి
పేజీ : 2
శుక్రవారం 25, ఏప్రిల్ 2025

మాడుగులలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-వి.మాడుగుల : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం ఉదయం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు తాళాపురెడ్డి వెంకట రాజరామ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో జీవియస్ గోపాల్ రావు, పంచాయతీరాజ్ జేఈ శ్రీనివాసరావు, యడ్ల హేమంత్ కుమార్, సిహెచ్.సింహాచలం, సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ డి.సురేష్ కుమార్, జమ్మల నాగేశ్వరరావు, జి.అప్పలనాయుడు పాల్గొన్నారు.

బ్లాస్టింగ్‌లతో ప్రజల ఇబ్బందులు

పనులు ఆలస్యంపై అధికారులు హడావుడి

విశాలాంధ్ర-పాయకరావుపేట : పోలవరం ఎడమ కాలువ పనుల్లో భాగంగా పాయకరావుపేట ప్రాంతంలో చేస్తున్న బ్లాస్టింగ్‌లతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, వారి గోడు పట్టించుకోని అధికారులు, కాలువ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని పరిశీలనకు వచ్చారు. గత కొద్ది నెలలుగా పోలవరం ఎడమ కాలువ పనులు జరుగుతున్నాయి. పనుల్లో భాగంగా కొండలను తవ్వేందుకు బాంబులతో బ్లాస్టింగ్ లు చేస్తున్నారు. దీని కారణంగా కొండ సమీప ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు ఇళ్లు దెబ్బతింటున్నాయని, భయాందోళన గురవుతున్నామని అధికారులకు ఫిర్యాదు చేశారు. బ్లాస్టింగ్ ల సామర్థ్యం తగ్గించాలని, బ్లాస్టింగ్‌కు బ్లాస్టింగ్ కు మధ్య సమయం ఉంచాలని, బ్లాస్టింగ్లు చేసే సమయంలో ముందుగా సమాచారం అంద చేయాలని ఆ ప్రాంతానికి చెందిన ఎంపీటీసీ కశింకోట సత్యనారాయణ, వార్డు సభ్యులు పల్లా ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు గంపల చినరాజు తదితరులు తహసిల్దార్, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లారు. అయితే కాంట్రాక్టర్ ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా బ్లాస్టింగ్ లో ఎటువంటి తేడా లేకుండా పనులు చేసుకుంటూ పోతున్నాడు. ఇదిలా ఉంటే పాయకరావుపేట ప్రాంతంలో పోలవరం ఎడమ కాలువ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నర్సీపట్నం ఆర్డీఓ వివి రమణ, డి.ఎస్.పి. శ్రీనివాసరావు, పోలవరం ఈ ఈ రామకోటేశ్వరరావు, డి ఈ గోపాలకృష్ణ పనులను పరిశీలించేందుకు ఇక్కడకు వచ్చారు. అధికారులు వస్తున్నట్లు సమాచారం అందుకున్న స్థానికులు వారు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బాంబు బ్లాస్టింగ్ లతో ఇళ్లు మరమ్మత్తుల గురవుతున్నాయని, భయాందోళనతో జీవిస్తున్నామని అధికారుల ముందు వాపోయారు. పోలవరం ఎడమ కాలువ కాంట్రాక్టర్ ఈ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకుని పనులు చేయటం లేదని టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేసుకోవాలని వారు కోరారు.

పాకిస్తాన్ ఉగ్రవాదులు, అరాచక శక్తులను ఏరి పారెయ్యాలి

సామాజిక కార్యకర్త జీవివి సత్యనారాయణ

విశాలాంధ్ర-పాయకరావుపేట : జమ్ము కాశ్మీర్‌లోని పహల్గం సమీపంలో గల బైసరన్ లోయ ప్రాంతానికి వెళ్ళిన పర్యాటకులను సైనిక దుస్తుల్లో వచ్చిన 7గురు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ అయిన లష్కరే తోయిబాకు అనుబంధంగా పనిచేస్తున్న ఉగ్రవాదులు దాడి చేసి అతికిరాతకంగా మతం పేరు అడిగి మరీ ముస్లిమేతరులను కాల్చి చంపడం దారుణమని, ఇది ప్రతి భారతీయుడు ఖండించవలసిన సంఘటన అని పాయకరావుపేటకు చెందిన సామాజిక కార్యకర్త జీవివి సత్యనారాయణ అన్నారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సరిగ్గా ఐదు సంవత్సరాల క్రితం కాశ్మీర్ అభివృద్ధికి, సమానత్వానికి అవరోధంగా ఉన్న ఆర్టికల్ 370 ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కాశ్మీర్ లోయకు పర్యాటకులు దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో రావడం మొదలు పెట్టారన్నారు. దీంతో స్థానిక ముస్లిం యువతకు ఉపాధి పెద్ద మొత్తంలో లభించడం మొదలయ్యిందని తెలిపారు. యువత ఉగ్రవాదులు చూపే జిహాదీ ని పక్కకు నెట్టి స్వతంత్రంగా జీవించాలని ఆలోచన చేస్తూ ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. కాశ్మీర్ లోయలో ఇలా అభివృద్ధి జరగడం పాకిస్తాన్ కు ఏ మాత్రం ఇష్టం లేదన్నారు. అడపా దడపా చిన్న చిన్న దాడులు జరుగుచున్నపుడు భారత సైన్యం సమర్థవంతం గా ఎదుర్కొంటూ లోయలో ప్రశాంతత ఉండేలా చూస్తున్నట్లు తెలిపారు. ప్రశాంతత ఉండడం ఇష్టం లేని పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ దారుణానికి ఒడిగట్టిందన్నారు. కాశ్మీర్ లోయలో ఉగ్రవాదం పోలేదు అని ప్రపంచానికి ఒక మెసేజ్ ఇవ్వాలనే దుర్మార్గపు ఆలోచనే ఈ దాడి అన్నారు. ఇప్పటికే భారత సైన్యం చాలా సార్లు సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధి చెప్పినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు వారిని పూర్తిగా నివారించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి షా, రక్షణ మంత్రి రాజానాద్ సింగ్, రక్షణ శాఖ సలహాదారు అజిత్ దోవల్, త్రివిధ దళాల అధిపతులు పాకిస్తాన్ కు, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలను పూర్తిస్థాయిలో తుద ముట్టించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయంగా ఇప్పటికే అమెరికా ,రష్యా, ఇటలీ, బ్రిటన్, ఇరాన్, సౌదీ అరేబియా లాంటి ముస్లిం దేశాలు భారత్ కు సపోర్ట్ గా ఉన్నాయన్నారు. భారతదేశం మొత్తం ప్రజానీకం కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ చర్య కైన మద్దతుగా నిలబడుతుందని, ప్రతి భారత పౌరుడు మతాలకు, కులాలకు అతీతంగా ఏక తాటిపైకి వచ్చి కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని సామాజిక కార్యకర్త జీవివి సత్యనారాయణ కోరారు.

ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో బకాయిలు చెల్లించాలి: వైసిపి నాయకులు

విశాలాంధ్ర-యస్.రాయవరం : జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు పూర్తిస్థాయిలో బకాయిలు చెల్లించాలని కొత్త రేవు పోలవరం వైసిపి నాయకులు డిమాండ్ చేశారు .గురువారం గ్రామంలోని ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశంకు వారి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొద్దిరోజులుగా బకాయిలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కూలీలు వివరించారు సందర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతూ... బకాయిలు విడుదల చేయడం సబబు కాదని పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వము తక్షణము కూలీల సమస్యలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు .అనంతరం కూలీలకు కూల్ డ్రింకులను అందజేశారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎర్రిపల్లి జగన్నాథం, దేవుడు, చేపల రాజు, మైలపల్లి అప్పలరాజు, చెల్లూరు నూకరాజు ,కాశి ,దుర్గ ,నూకరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ వార్షికోత్సవం

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండలంలో ఉప్పవరం గ్రామంలో మరిడిమాంబ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు . తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా మరిడిమాంబ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు . పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్ని శ్రీనివాసరావు , గ్రామ ఉప సర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు , చిన్ని సత్యారావు , అడపా మాలక్ష్మీనాయుడు , చిన్ని దొరబాబు , చిన్ని ధనుంజయరావు , పందల శ్రీను , కాయల వెంకటఅప్పలరాజు , కాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు .

జనసేన పార్టీ ఆధ్వర్యంలో మౌన దీక్ష

విశాలాంధ్ర-పాయకరావుపేట : జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మౌనదీక్ష నిర్వహించారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మూడు రోజుల పాటు సంతాప దినాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రెండో రోజు గురువారం పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, నల్ల రిబ్బలను ధరించి, ప్ల కార్డులను ప్రదర్శించి మౌన దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గెడ్డం కన్నబాబు, గెడ్డం చైతన్య, పల్లి దుర్గారావు, ఎంపీటీసీ మాకినీడు చిట్టిబాబు, మండల అధ్యక్షుడు ఎగదాసు నానాజీ, జగ్గన్న దొర, గీసాల పద్మావతి, కర్రి బాబురావు, కట్టా నరసయ్య, తుమ్మల గణేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ పాల్తేరు గ్రామ శాఖ అధ్యక్షులుగా కొంకిపూడి రమేష్

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామానికి చెందిన కొంకిపూడి రమేష్ తెలుగుదేశం పార్టీ పాల్తేరు గ్రామ శాఖ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ మాట్లాడుతూ తనను నమ్మి పదవి అప్పగించిన హోంమంత్రి వంగలపూడి అనితకి, టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, నాయకులు దేవవరపు రాజుబాబు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని రమేష్ తెలియజేశారు.

కారు ప్రయాణం... కారాదు ప్రమాదం

విశాలాంధ్ర-రాంబిల్లి : వేసవిలో దూర ప్రయాణానికి ఎక్కువ మంది కారును ఎంచుకుంటున్నారు. ఎండ వేడికి కారులో కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కారులో కుటుంబ సభ్యులు మొత్తం ప్రయాణం చేస్తుంటే.. ఇలాంటి సమయంలో తీరని దుఃఖాన్ని మిగుల్చుతుంది. ఈనేపథ్యంలో వేసవిలో కారు యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపుతూ 'విశాలాంధ్ర' కథనం.

ప్రమాదానికి కారణాలివి : విద్యుత్ వైరింగ్ సరిగా లేకపోవడం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటుకుంటాయి.ఇంజిన్ భాగాలలో ఏదైనా లోపం ఉన్నా,బ్రేక్ లైనర్లు పాడైనా అవి వేడిని ఉత్పత్తి చేసి ప్రమాదానికి దారితీయొచ్చు.ఇంజిన్ ఆయిల్ లీక్ అవడం వల్ల ఎండ వేడికి అగ్ని అంటుకునే ప్రమాదం ఉంటుంది. అతివేగంగా ఏదైనా వస్తువును కానీ, వాహనాన్ని గాని ఢీకొట్టినప్పుడు రాపిడి ద్వారా మంటలు రేగి ప్రమాదం సంభవిస్తుంది. అవసరానికి మించి ఇంధనం (పెట్రోల్, డీజిల్)నిల్వ ఉంచడం ద్వారా వేడికి ఒత్తిడి పెరిగి ప్రమాదం జరగొచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు : కారును తరచుగా తనిఖీ చేయడం ద్వారా సమస్యను ముందుగానే గుర్తించి సరిచేయించవచ్చు.విద్యుత్ వైరింగ్ పాడైతే వెంటనే సరిచేయించండి.అగ్ని నియంత్రిక యంత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలి.కారును సాధ్యమైనంతవరకు నీడలోనే పార్కింగ్ చేయాలి. ఆగకుండా ఒకేసారి ఎక్కువ దూరం ప్రయాణం చేయకూడదు. కారు ప్రయాణంలో పొగతాగటం చేయకూడదు. కారుని ఆపి వెంటనే బయటకు రావాలి.కారు నుంచి దూరంగా వెళ్ళి,అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలి.

బాటజంగాల పాలెం పంచాయతీ టీడీపీ గ్రామ కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర- సబ్బవరం : మండలంలోని బాటజంగాల పాలెం పంచాయతీలో పెందుర్తి నియోజవర్గం టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ వేయడం జరిగిందని సర్పంచ్ పడాల వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ వాణిజ్యవిభాగం కార్యదర్శి బర్నికాన బాబురావు మరియు కుచర్లపాటి రామకృష్ణ రాజుల సమక్షంలో కమిటీ వేశామన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా మురకాడ వీర వెంకట అప్పలరాజు, ఉపాధ్యక్షుడిగా వనం సన్యాసిరావు, పార్టీ ప్రధాన కార్యదర్శిగా కాపుశెట్టి వెంకట, కార్య నిర్వాహక కార్యదర్శి పందిరిపల్లి రాము, వాడపల్లి శ్రీనివాసరాజు , వనం పెద్ద సత్యనారాయణ ,గ్రామ కార్యదర్శిలు వనం సత్యనారాయణ, రంగాల గోవిందమ్మ , నకిరి బోయిన గౌరీష్ , కోశాధికారిగా తాడి రమణ, 55 వ బూత్ మెంబర్ పడాల వెంకటరమణ, మురకాడ వీర వెంకట అప్పలరాజు 56 బూతు నెంబర్ గా గొల్లి నూకరాజు, పోతల శ్రీనివాసరావు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

శ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని నారపాడు పంచాయతీ శివారు బలిజపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ అనుపు మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ఉదయం 5 గంటల నుండి ధూప, దీప, నైవేద్యంతో ప్రత్యేక పూజలు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మామిడి శంకర్రావు ఏర్పాటు చేసిన చీరలను ఆయన చేతుల మీదుగా పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు భరణికాన సాయినాధరావు, ఇందల వెంకటరమణ, పిబివిఎస్ఎన్ రాజు, వైస్ ఎంపీపీ మామిడి లక్ష్మి కొండాజి, కర్రీ కనకరాజు , దొడ్డి సూర్యప్రకాశరావు ,గొర్లి నూకరాజు , బైలపూడి దేముడు, బంతి కోళ్ల పద్మ, జెట్టి ప్రసాద్, మంగరాజు, మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు, పంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి : ఎంఈఓ

విశాలాంధ్ర- సబ్బవరం : ప్రభుత్వ పాఠశాలలు పిల్లల సమగ్ర వికాసానికి నిలయాలు అని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామంలో ఉండే పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాల చేరాల్సిందిగా సబ్బవరం మండల విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. లక్ష్మణరావు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మండలంలోని బాటజంగాలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు విద్యా సంవత్సర ముగింపు సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్- తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. బాటజంగాలపాలెం గ్రామ సర్పంచ్ పడాల వెంకటరమణ, ఉపాధ్యాయులు తయారుచేసిన అడ్మిషన్ల కరపత్రాన్ని, గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వ సౌకర్యాలను ఉచితంగా ఉపయోగించుకుని ఎక్కువమందిని విద్యార్థులను చేర్పించవలసిందిగా గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన జానపద కోలాటం నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తరగతి వారీగా మంచి ప్రతిభ సాధించిన పిల్లలందరికీ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ బోలెం శంకర్రావు, స్కూల్ హెచ్ఎం పి .తమ్మారావు, టీచర్ వై. శిరీష, స్కూల్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమాంబ, మరిడిమాంబ పండగలు

విశాలాంధ్ర -పరవాడ : మండలంలోని వెన్నెలపాలెం, జల్లెలపాలెం గ్రామాల్లో దుర్గమాంబ, మరిడిమాంబ అమ్మవార్ల పండగలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద ఎత్తున గ్రామదేవతలను దర్శించుకున్నారు. కానుకలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆయా ఆలయాల వద్ద ఉత్సవ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు భక్తులకు తాగునీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదం వంటివి పంపిణీ చేశారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు దంపతులు దుర్గమాంబను దర్శించుకుని తీర్థ ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం అమ్మవార్ల ఘటాలను గ్రామాల్లో ఊరేగించిన అనంతరం రాత్రికి ఆలయాల వద్దకు తీసుకొచ్చి అనుపోత్సవం చేసారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రాత్రికి ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ అమ్మవార్ల ఉత్సవాల్లో మండల, గ్రామ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరంలో నూకాంబిక అమ్మవారి సారె

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండల కేంద్రం రాయవరం గ్రామంలో శ్రీ నూకంబిక అమ్మవారి సారె ఊరేగింపు జరిగింది. గంధమావస్య మహోత్సవంలో భాగంగా గురువారం సాయంత్రం అమ్మవారి పుట్టినిల్లు నుంచి అమ్మవారి గుడి వరకు మహిళా భక్తులు సారె ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ దుబాసి రమేష్ , నిర్వాహకులు కర్రీ శ్రీనివాసరావు, కోన బుజ్జి , అంకాబత్తుల రమణ, భీమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సీనియర్ కార్యకర్త జగట గణేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అనకాపల్లి : స్థానిక వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ 80 వ వార్డు సీనియర్ కార్యకర్త జగట గణేష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ సమన్వయకర్త భరత్ తండ్రి రమణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని గణేషుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 80వ వార్డు అధ్యక్షులు కె.ఎం నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు వేగి త్రినాథ్ , గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్. బొడ్డేడ శివ. సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ దాడి నారాయణ మహిళ విభాగం అధ్యక్షురాలు కాండ్రేగుల హైమావతి. శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త.మారిశెట్టి శ్రీనివాసరావు. సీనియర్ నాయకులు.పెంటకోట శ్రీనివాసరావు, గైపురి రాజు.మొగలపల్లి సుబ్బారావు. మద్రా జాను బాబు. గుడాల వెంకట ప్రసాద్. నక్క సుధాకర్. నవీన్. లోకేష్. తేజ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షుడిగా కట్టా శ్రీను

విశాలాంధ్ర-పాయకరావుపేట : తెలుగుదేశం పార్టీ అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షుడిగా కట్టా శ్రీను నియమితులయ్యారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కట్టా శ్రీనును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, చింతకాయల రాంబాబు, కుందూరు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కొత్తమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న బొడ్డేడ

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో రాజుపేట గ్రామంలో శ్రీ కొత్త మహాలక్ష్మి అమ్మవారి పండగ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ కొత్త మహాలక్ష్మి అమ్మవారిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,అనకాపల్లి జిల్లా వైసీపీ మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,నాయకులు పాల్గొన్నారు.

రీ సర్వే ప్రాజెక్టుపై కందిపూడిలో అవగాహన ర్యాలీ చేపట్టిన తహసిల్దార్

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని కందిపూడి గ్రామంలో తాసిల్దార్ ఎం. లక్ష్మి ఆధ్వర్యంలో రీ సర్వే గ్రామసభ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భూములు అన్నింటిని సర్వే చేసి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంజూరు కొరకు రి సర్వే చేపట్టడం జరుగుతుందని ప్రజలలో రీ సర్వే పై ఉన్న అపోహలను తొలగించడం కొరకే గ్రామ సభ రీ సర్వే ర్యాలీలను చేపట్టడం జరుగుతుందని రీ సర్వే చేసినప్పుడు ప్రజలు సరియైన రుజువు పత్రాలు తీసుకొచ్చి రికార్డుల్లో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఏమైనా తప్పులు ఉంటే వాటిని సరి చేసుకోవాలని వివరించారు కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

సర్పంచ్ నరసింగరావును పరామర్శించిన బొడ్డేడ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : గ్రామ సర్పంచ్ పీలా నర్సింగరావును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ బుధవారం పరామర్శించారు. మండలంలో కాజీపాలెం గ్రామ సర్పంచ్ పీలా నర్సింగరావు రెండురోజుల క్రితం గాయాలు అయ్యాయి , విషయం తెలుసుకున్న బొడ్డేడ ప్రసాద్ స్వయంగా నర్సింగరావు ఇంటికి వెళ్ళి పరామర్శించారు .